

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శనివారం | 29 | జూన్ | 2024 పేజీలు: 7

# మండల సర్వసభ్య సమావేశం

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్




దిండి -జూన్ -28 ( ప్రజా జ్యోతి ) డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలని సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారాల కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, తాహసిల్దార్ తిరుపతయ్య, ఎంపిడిఓ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గుప్పుమంటున్న గుడుంబా

### మద్యానికి దీటుగా నాటు సారా అమ్మకాలు
### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ
### లబోదిబోమంటూ విలపిస్తున్న పేద కుటుంబాలు



మోతె జూన్ 28 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గుడుంబా గుప్పుమంటుంది. ఇదంతా తెలిసిన సంబంధిత ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మోతె మండల కేంద్రంతో పాటు గ్రామాలలో సుమారు 120 పైగా గుడుంబా కేంద్రాలు ఉన్నాయని స్థానికుల ద్వారా తెలిసింది.మద్యం తాగడానికి స్తోమత లేని వారు గుడుంబా కేంద్రాలకు వెళ్లి నాటు సారా తాగుతున్నట్టు తెలిసింది. లీటరుకు 120 రూపాయలు నుండి 150 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుడుంబాకు బానిసై కుటుంబాలలో కలహాలు అనారోగ్యానికి గురవుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గుడుంబా మత్తులో రాత్రి వేళలో గొడవలు సృష్టిస్తున్నారని

..మిగతా 2లో

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

### తహశీల్దార్ కార్యాలయం సందర్శించిన కలెక్టర్



భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి): ఎలాంటి పెండింగ్ లేకుండా ధరణి మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే భూదాన్ పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, అర్ఐ వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది

### డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది
### పార్టీలకతీతంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతాం
### రెండు మూడు రోజులలో చైర్మన్ ఎన్నిక
### డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ జూన్ 28 (ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డిసిసిబి ) ను పార్టీలకతీతంగా రైతు సంక్షేమ ధ్యేయంగా ముందుకు తీసుకుపోతామని డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పై పెట్టిన అవిశ్వాసం తీర్మానంపై బ్యాంకు సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అవిశ్వాసం నెగ్గిన అనంతరం డిసిసిబి డైరెక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ డిసిసిబిపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకును ముందుకు తీసుకుపోతామని అన్నారు. బ్యాంకును దినదిన అభివృద్ధి చేస్తూ రైతులకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు డిసిసిబికి రాజకీయ రంగు కులిమి ఇష్టానుసారంగా వ్యవహరించారని అన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగుల సలహాలు సూచనలతో అన్ని విధాలుగా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. అవిశ్వాసానికి 19 మంది డైరెక్టర్లకు 15 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందుల

..మిగతా 2లో

## ఎస్ ఎల్ బి సి ఏ ఎమ్ ఆర్ పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

2





## గ్రామాల్లో గుప్పుమంటున్న

# గుడుంబా

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో మద్యంతో దీటుగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో గుడుంబా తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి గుడుంబాకు వాడే నల్ల బెల్లాన్ని నిషేధించింది. తెల్ల బెల్లం పై ఆంక్షలు విధించిన అయినా కొంతమంది దుకాణం దారులు హైదరాబాద్ నుండి పట్టికి బెల్లాన్ని అక్రమ మార్గాల ద్వారా పక్కనే ఉన్న జనగాం జిల్లాలోని తండాల వారికి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వారు తండాలలోని వ్యవసాయ బావుల వద్ద, తండాలలోని ఇండ్ల సమీపంలో గుడుంబా కేంద్రాలను ఏర్పాటు చేసి గుడుంబా తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇలా తయారు చేసిన గుడుంబాను రాత్రి వేళలో మోతె మండల కేంద్రం పలు గ్రామాలలో యదేచ్ఛగా చేరవేస్తున్నట్లు సమాచారం ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు నిద్రమత్తును వదిలి గుడుంబా కేంద్రాలపై దాడులు నిర్వహించి పటిక బెల్లం అక్రమంగా రవాణా చేస్తున్న దుకాణదారులపై గుడుంబా తయారీ స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## దేవరకొండ,కొండ మల్లపల్లి, వివిధ పోలీస్ స్టేషన్లను సందర్శించిన

# నల్లగొండ జిల్లా ఎస్పి

దేవరకొండ, జూన్ 28(ప్రజా జ్యోతి ) నల్గొండ జిల్లాకు నూతన ఎస్పీగా విచ్చేసిన శరత్ చంద్ర పవర్ శుక్రవారం చందం పేట,దేవరకొండ,కొండ మల్లపల్లి,గుడిపల్లి,పెద్దవూర, పోలీసు స్టేషన్ లను సందర్శించి పరిశీలించి సిబ్బంది పని తీరు, వివరాలు, అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిసరాలు, పరిధిలోని స్థితిగతులు,పోలీస్ స్టేషన్ రికార్డుల వివరాలు,క్రైమ్ రేటు, శాంతి భద్రతలకు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు గురించి తీసుకుని, మాట్లాడుతూ పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. గ్రామాలలో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలి అని పేర్కొన్నారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, సిఐలు సురేష్, ధనంజయ,ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబిపై మరోసారి

# కాంగ్రెస్ జెండా ఎగిరింది

మొదటి పేజీ తరువాయి...

గురిచేసిన డైరెక్టర్లంతా అవిశ్వాసానికి హాజరయ్యారని తెలిపారు.

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తాము అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గించుకున్నామని స్పష్టం చేశారు. అవిశ్వాసానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, డైరెక్టర్లంతా సహకరించారని, ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్లు ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అంజయ్య, గుడిపాటి సైదులు, వీరస్వామి, కొండా సైదులు, కోడి సుష్మ, కరుణ, అనురాధ, అందేల లింగయ్య యాదవ్, రామచంద్రయ్య, జూలూరు శ్రీనివాస్, జయరాం నాయక్, బంటు శ్రీను,పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్ఎల్‌బిసిఎమ్ఆర్‌పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నల్లగొండ జూన్ 28(ప్రజాజ్యోతి): ఎస్ ఎల్ బి సి ఏ ఎమ్ ఆర్ పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి ఎస్ఎల్బీసీ ఏఎమ్ఆర్పి ఒకటవ టన్నెల్ ఔట్ లెట్ ను సందర్శించారు. ముందుగా జిల్లా కలెక్టర్ టన్నెల్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీర్లు, ప్రాజక్ట్ నిర్మాణం చేపట్టిన జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో టన్నేల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు ఎస్ఎల్బీసీ ఏఎంఆర్పి టన్నెల్ వన్ ఔట్లెట్ పథకంపై వివరిస్తూ ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్ అని, 10 మీటర్ల డయాతో చేపట్టిన ఈ టన్నెల్ మొత్తం పొడవు 43.93 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ టన్నెల్ ద్వారా 4,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, గరిష్టంగా 5570క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఈ టన్నెల్ కు ఉంటుందని, శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా 1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం చేపట్టగా, సవరించిన అంచనాల ప్రకారం ప్రాజక్ట్ 4658.59 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం కావడా నికి కారణాలను ఆయన జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర విభజన, కరోనా తదితర కారణాలవల్ల టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన టన్నెల్ సామర్థ్యం, టన్నెల్ డయా తదితర సాంకేతిక అంశాలను జిల్లా కలెక్టర్, ఎస్ పి కి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న మన్నెవారి పల్లి ఎస్ఎల్బీసీ టన్నెల్ ఒకటవ ఔట్ లెట్ ను సందర్శించారు. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని, అందువలన త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు, జయప్రకాష్ అసోసియేట్స్ ప్రతినిధులతో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(నక్కలగండి ప్రాజెక్టు)ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, టన్నెల్ ఏజిక్యూటివ్ ఇంజనీర్ జి జె వి సత్యనారాయణ, డి ఈ చక్రపాణి, లలిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవిరాజ్ తో పాటు, జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏజెన్సీ ఏజీఎంలు దీపక్ జైన్, వీరేందర్ సింగ్, చందంపేట తహసిల్దార్ శ్రీనివాస్, చందంపేట ఎంపీపీ పార్వతి తదితరులు ఉన్నారు.



# వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి

గరిడేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి): వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు దుండగుడు లాక్కెళ్లిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం ఆవాస గ్రామమైన సుభాష్ నగర్ గ్రామంలో జరిగింది.స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సుభాష్ నగర్ గ్రామానికి చెందిన గాదే రామ నరసమ్మ(65) తన పొలంలో పెసర్ల పంట వేసిందని, తన పొలం వద్దకు ఉదయం వెళ్ళగా ఆమె వద్దకు ఒక గుర్తు తెలియని వ్యక్తి తనకు కొంత దూరంలో ద్విచక్ర వాహనాన్ని ఆపి క్రషర్ మిల్లుకు ఎలా వెళ్ళాలని అడిగి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని తన ద్విచక్ర వాహనం మీద అక్కడ నుండి పారిపోయినాడని అన్నారు. బాధితురాలు గాదే రామ నరసమ్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ఐ ఈట సైదులు తెలిపారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానిస్తున్న రాజపేట టీఆర్ఎస్ నాయకులు



రాజాపేట జూన్ 28 (ప్రజా జ్యోతి)రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డితో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ ప్రముఖులు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పుష్పగుచ్చం శాలువాతో బీర్లను సత్కరించి రాజపేట మండల అభివృద్ధి కోసం, పలు పనుల మంజూరి కోసం సమస్యల గురించి, మదర్ డైరీలో జరుగుతున్న విషయాలపై మాట్లాడారు. కాగా బీర్ల ఐలయ్యను కలిసిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి మినహా మిగతా నాయకులైన వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, పాండవుల భాను గౌడ్, స్వామిలు తన అనుచర వర్గంతో జూలై 5వ, తేదీన టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. కొన్ని కారణాలవల్ల బీర్ల ఐలయ్యను కలువని టిఆర్ఎస్ పార్టీ పెద్దలు మరికొంతమంది రాజపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఎస్సీ సెల్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ తెలిపారు. టిఆర్ఎస్ పార్టీని వీడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరుతున్నారనే విషయాన్ని ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ సంఘటనలతో రాజపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ క్యాడర్ అయోమయంలో పడిపోయింది. తీవ్ర చర్చ నెలకుంది.

# లచ్చయ్య మృతి పట్ల సంతాపం

నార్కట్ పల్లి జూన్ 28 (ప్రజాజ్యోతి): మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి లచ్చయ్య అకాల మరణంతో మృతిచెందగా వారి పార్థివదేహాన్ని మాజీ జెడ్పిటిసి సభ్యుల సత్తయ్య



యాదవ్ సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల భరత్ గౌడ్, ధార యాదయ్య, మట్టపల్లి నాగరాజు, శంకర్, బెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాముల వారి లింగోటం పాల ఉత్పత్తి సంఘం చైర్మన్ ఎన్నిక

చౌటుప్పల్ జూన్ 28 ( ప్రజా జ్యోతి ) మండలం లోని స్వాములవారి లింగోటం గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించడం జరిగింది.పాల సంఘం నూతన చైర్మన్ గా ఆకుల పద్మ ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా గోరుకంటి దుర్గమ్మ,పల్చ పద్మమ్మ, బాతరాజు అండాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, పిట్టల శంకరయ్య,బాతరాజు యాదగిరి, ఉప్పు కృష్ణ,తూర్పుంటి యాదయ్య, బాతరాజు లింగస్వామి,మల్లం రాములు, రమేష్ చెనగొని వెంకటేష్, బాతరాజు మహేష్,ఢిల్లీ వెంకట్ రెడ్డి,రుద్రా రెడ్డి, బిక్షమయ్య,చేవెల్లి నాగరాజ్, సాయి, లింగస్వామి, ఆకుల పాండు, రాజయ్య, వెంకటేష్, నర్సిరెడ్డి, కేసాని కృష్ణారెడ్డి, పల్చం నారాయణ, బాతరాజు నరసింహ, ఢిల్లీ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# అడవిదేవులపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలంటూ ఆర్డీవోకు వినతి

మిర్యాలగూడ, జూన్ 28,(ప్రజాజ్యోతి): అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న కస్తూర్బా గాంధీ పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాస్ రావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్ లు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా కూడా కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిల సమస్యల పరిష్కారానికి మార్గం చూపకపోవడం బాధాకరమన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన 250 మంది విద్యార్థినిలు చదువుతున్నారన్నారు. సొంత భవనం ప్రారంభం కాకపోవడం వల్ల ఇరుకు గదులలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. సరిపడ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్, అనిల్, అజయ్,సిపాయి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్కార్ కృషి

## అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బుజ్జి లింగా నాయక్

దామరచర్ల,జూన్ 28,( ప్రజా జ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ధీరావత్ బుజ్జి లింగ నాయక్ అన్నారు.శుక్రవారం



మండల పరిధిలోని కల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల కు పుస్తకాల పంపిణీ, ఆహార నాణ్యత పై ఆరా తీశారు.అనంతరం పాఠశాల విద్యపై, సమస్య లపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీను, బంగారయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఎలక సైదులు గౌడ్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం

## ఉత్తమ్ దంపతులు తమ ప్రగాఢ సంతాపం

హుజూర్ నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి): సీనియర్ జర్నలిస్ట్, ఎలక సైదులు గౌడ్ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల అకాల మరణం చెందారు. ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎలక సైదులు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హుజూర్ నగర్ నియోజక వర్గంలో అవినీతి, అన్యాయం, అక్రమాలు, దౌర్జన్యం పై నిరంతరం పోరాటం చేశారన్నారు. ఆయన అకాల మరణం చెందడం కాంగ్రెస్ పార్టీకి, సమాజానికి కూడా నష్టంగానే భావిస్తూన్నామన్నారు. ఆయన మరణం పట్ల ఉత్తమ్ దంపతులు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కోరుకుంటూ ఈ సందర్భంగా వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు మట్టి అక్రమంగా తరలింపు

## ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారు మత్స్య కారుల ఆరోపణ

మిర్యాలగూడ, జూన్ 28,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి పందిర్లపల్లి చెరువులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే తమ పై దౌర్జన్యానికి ప్రయత్నిస్తున్నారని మత్స్య సహకార సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా జెసిబిలు పెట్టి టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న వ్యక్తి ని ప్రశ్నించడంతో సొసైటీ సభ్యుడైన గోపనబోయిన వెంకన్న పై దాడి చేసేందుకు ప్రయత్నించారని మత్స్య సహకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.మట్టి అక్రమ తరలింపులపై, దాడి ప్రయత్నం పై వీడియోలు ఫోటోలు తీసి ఆర్డీవో, తాసిల్దార్లకు ఆన్లైన్లో పంపించామని ఇప్పటికైనా అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ అవుదారపు మురళి డిమాండ్ చేశారు.





# గఫూర్ సార్ మరణం బాధాకరం

నడిగూడెం, జూన్ 28, ప్రజా జ్యోతి: రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ గఫూర్ మరణం బాధాకరమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఎండి ఖలీల్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురం లోని గఫూర్ పార్థివ దేవం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ కపూర్ సీనియర్ హిందీ పండిట్ గా ఉత్తమ సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షులు శ్రీ బండారు నాగేశ్వరరావు, అధ్యక్షులు యం డి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి డి అంజయ్య, జిల్లా కౌన్సిలర్ యల్ బాలాజీ, సహ అధ్యక్షులు ఏ అప్పారెడ్డి, సీనియర్ సభ్యులు సి.హెచ్.విశ్వనాథం, యస్.యం.ఏ.రసూల్ , జి రామయ్య, యన్.వి.రామిరెడ్డి పాల్గొన్నారు...

# ఎస్ఎస్పి భూములను సర్వే చేపట్టాలి

**మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని కలిసిన ఇబ్రహీంపేట గ్రామస్తులు**

హాలియా,జూన్28(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట వార్డుకు చెందిన ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను కొందరు దర్జాగా కబ్జా చేసుకుని ఏళ్ల తరబడి సాగు చేసు కుంటున్న ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను కబ్జా కోరల నుంచి కాపాడి సర్వే నిర్వహించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని శుక్రవారం నాగార్జున్ సాగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.కలిసిన వారు సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్,కందుల గోపాల్,ఆడెపు సైదులు,ఆడెపు ప్రశాంత్, ఈగల ముత్తయ్య,తరి అంజయ్య,కందుల ఆనంద్,బుర్రి నరసింహ తదితరులు ఉన్నారు.



# చందం పేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**
**ప్రజావాణి, ధరణి ఫైళ్ల తనిఖీ**
**ధరణి, ప్రజావాణి ఫిర్యాదులను**
**త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం**



నల్లగొండ జూన్ 28(ప్రజాజ్యోతి): ప్రజావాణి, ధరణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు జాప్యం లేకుండా వారి సమస్యలకు పరిష్కరం దొరుకుతుందని అన్నారు. శుక్రవారం అయన చందంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని అలాగే ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎన్ని ఫిర్యాదులు స్వీకరించారని అడగగా తహసిల్దార్ కార్యాలయంలో 266 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రజావాణి ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తహసిల్దార్ స్థాయిలో ఉండే ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేవి ఆర్డీవో పరిష్కరించాలని, ఒకవేళ జిల్లా స్థాయికి పంపించాల్సి ఉంటే జాప్యం లేకుండా పంపించాల్సిందిగా ఆదేశించారు. మనసు పెట్టి పని చేస్తే నిజమైన ఫిర్యాదుదారులకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అందరూ బాగా పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి పిటిషన్లు, ఆయా కేటగిరి వారిగా వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు.పరిష్కారం చేయగలిగినవి తక్షణమే చేయాలని, పెండింగ్లో లేకుండా చూడాలని, ఒకవేళ పరిష్కారం కానీ ఫిర్యాదులను ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాల్సిందిగా ఆయన ఎంపీడీవో లక్ష్మిని ఆదేశించారు. దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీపీ పార్వతి ఉన్నారు.





# పలు ఎరువుల దుకాణాలు తనిఖీ

కోదాడ టౌన్ జూన్ 28 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణం లోని లక్ష్మీ గణపతి, రాజ్యలక్ష్మి సీడ్స్, చంద్రకళ సీడ్స్ , తమ్మర సహకార సంఘం లో విత్తనాల,ఎరువుల బస్తాలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేసారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలన్నారు. ఎరువులు కొన్న రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ కి అమ్మకూడదని సూచించారు. సీజన్ ప్రారంభం అయి నందున రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అనంతరం తమ్మరబండపాలెం లో రైతులు వేసిన జీలుగు పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ అధికారులు పాలెం రజనీ, ఎఇఓ ఆఫ్రిన్, సీఈఓ వెంకటేశ్వర్లు డీలర్లు రైతులు పాల్గొన్నారు.



# కిరాణా షాపులపై లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు

నల్లగొండ జూన్ 28(ప్రజాజ్యోతి): కిరాణా షాపులపై ఫిర్యాదు నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పలు కిరాణా షాపు లపై తనిఖీలు నిర్వహించింది. అందులో ముఖ్యంగా శ్రీ పద్మ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్, జాహ్నవి ట్రేడర్స్, ఎస్ ఎల్ ఎన్ స్వామి కిరాణం, ధనలక్ష్మి ట్రేడర్స్ అండ్ కో, గోపీకృష్ణ కిరాణం, అంజలి సూపర్ మార్కెట్, నాళ్ల పెద్ద మారయ్య కిరాణం, లక్ష్మీ గణపతి కిరాణం, సాయి లక్ష్మీ కిరాణం ల లో ప్యాకేజీలపై మ్యానుఫ్యాక్చరింగ్ అడ్రస్, ఎమ్మార్పీ, డేట్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్, కస్టమర్ కేర్ నెంబర్ ఈమెయిల్ ఐడి అడ్రస్ వంటి వివరాలు ముద్రించబడి లేకపోవడంతో వారిపై తొమ్మిది (9) కేసులు నమోదు చేసి 1,80,000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులు తమ దుకాణాలలో డిక్లరేషన్ లేని ప్యాకేజీలు అమ్మరాదని అటువంటివి తనిఖీలలో దొరికినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ప్యాకింగ్ చేసేవారు విధిగా ప్యాకింగ్ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. వేయింగ్ మిషన్స్ వాడేవారు వెరిఫికేషన్ సర్టిఫికెట్స్ తీసుకోవాల్సి ఉంటుంది. తూకంలో తేడా లేకుండా వ్యాపారం చేయాలని లేనిచో వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వినియోగదారులు కోరినట్లయితే వారికి తమ యొక్క వేయింగ్ మిషన్ కరెక్ట్ గా ఉందా లేదా అనే విషయాన్ని ఒకటి నుండి ఐదు కేజీల వరకు ఏదైనా బాటు పెట్టి చూపించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా వినియోగదారులు వారికి ఎటువంటి కంప్లైంట్ ఉన్న లీగల్ మెట్రోలజీ శాఖ కార్యాలయం ను సంప్రదించవచ్చని లేదా వాట్సాప్ ద్వారా ఫోన్ నెంబర్ 9010651783 కు కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయంపై పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించాలంటూ వ్యవసాయశాఖ మంత్రికి లేఖ

నడిగూడెం, జూన్ 28, ప్రజా జ్యోతి: నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య రాష్ట్రములో ప్రకృతి వ్యవసాయం పై పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించాలంటూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పోస్టల్ ద్వారా లేఖ వ్రాశారు. ఈ సందర్భంగా రోజు రోజుకి రసాయన మందుల వాడకంతో భూసారం తగ్గుతుందని, ఆ రాసాయనాలతో పండిన పంటలను ఆహారంగా తీసుకోవడంతో ప్రాణాంతక జబ్బులు జబ్బులు సోకుతున్నాయని, పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టి ప్రకృతి వ్యవసాయం పై రైతులను చైతన్యవంతం చేసే కార్యక్రమాలను నిర్వహించాలని, రోజు రోజుకి భూసారం తగ్గుతుందని దీంతో భవిష్యత్తులో మానవుల మనుగడ కరువైయ్యే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్వహణ కోసం 125 కోట్ల రూపాయల బడ్జెట్ రూపకల్పన చేసి పంపడం జరిగింది.



# శిధిలావస్థలో ఉన్న ఓపెన్ జిమ్ లో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలంటూ కమిషనర్‌కు ఆప్ నేతల వినతి





మిర్యాలగూడ,జూన్ 28,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణం లో మున్సిపాలిటీ పరిధి లోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో ఓపెన్ జిమ్ పరికరాలు మొత్తం శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానం లో కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలంటూ శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కి వినతి పత్రం అందజేశారు. ప్రతినిత్యం ఉదయం సాయంత్రం పిల్లలు పెద్దలు వ్యాయామం చేసేందుకు సరైన పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కమిషనర్ వెంటనే స్పందించి మునిసిపల్ ఇంజనీర్ ని స్టేడియంలో ఉన్న ఓపెన్ జిమ్ ను సందర్శించి పరికరాలను పరిశీలించి అవసరమైన వాటికి మరమ్మత్తులు,పూర్తిగా శిధిలమైన వాటి స్థానం లో కొత్త పరికరాలు ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పరికరాల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి. ఖుతుబుద్దిన్, పట్టణ నాయకులు బెజ్వాడ ప్రవీణ్ కుమార్, కీర్తి అశోక్ పాల్గొన్నారు.



# ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణకు ఘన సన్మానం

పెన్ పహాడ్ జూన్ 28(ప్రజా జ్యోతి): ఎంపీపీ ఎంపీటీసీల పదవీకాలం జూలై 3తో ముగుస్తుండగా వారిని సన్మానించేందుకు ఎంపిడిఓ జన్జనాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులను ఎంపీపీని అధికారులు మాజీ సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో పాలకవర్గం తో తమకు గల సంబంధాలను పంచుకున్నారు అత్యున్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నల్గొండ జిల్లా కేంద్ర ప్రధాన ఆస్పత్రి డాక్టర్ల చర్చలు ఫలవంతం

నల్లగొండ జూన్ 28(ప్రజాజ్యోతి): జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి ని జిల్లా అధికారులతో తనిఖీ చేయించే విషయంలో గత రెండు రోజులుగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ప్రొఫెసర్లు, విభాగాల అధిపతులు చేస్తున్న నిరసనను విరమించుకున్నారు. ఈ విషయమై శుక్రవారం నలుగురు సభ్యులతో కూడిన నల్గొండ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ బృందం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర ను అదనపు కలెక్టర్ ఛాంబర్ లో కలిసి చర్చలు జరిపారు. చర్చల అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర మాట్లాడుతూ తనతో డాక్టర్ల బృందం జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని తెలిపారు. చర్చల వివరాలను ఆయన వెల్లడిస్తూ శుక్రవారం నల్గొండ వైద్య కళాశాల నుండి ఇద్దరు, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ కి చెందిన ఖమ్మం, సూర్యాపేట వైద్య కళాశాలల నుండి వచ్చిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల బృందం తన దగ్గరికి వచ్చిందని, నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అధికారులతో తనిఖీ చేయించే విషయం తనతో చర్చించడం జరిగిందని, చర్చల సందర్భంగా జిల్లా అధికారులతో ప్రధానాస్పత్రి ని ఆసుపత్రి పర్యవేక్షకులు ఏర్పాటు చేసిన ఒక ఆర్ ఎం ఓ తో కలిపి తనిఖీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు ఒప్పుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించు విషయములో అందరు కలిసి పని చెయ్యాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. వైద్య బృందంతో జరిపిన చర్చల ప్రకారం నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎంపిక చేసిన ఆర్ఎంవో తో కలిసి రేపటినుండి జిల్లా అధిలారులు యధావిధిగా నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ప్రజలకు అవసరమైన పరిపాలనపరమైన విభాగాలను తనిఖీ చేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో చర్చలు జరిపిన వారిలో నల్గొండ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జె. శ్రీకాంత్ వర్మ, ఎల్ రమేష్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జోనల్ కార్యదర్శి, మరియు సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గిరిధర్ నాయక్, జి.జి. హెచ్ పర్యవేక్షకులు ప్రొఫెసర్ నిత్యానందం తదితరులు ఉన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్, 43,940నగదు స్వాదీనం

మిర్యాలగూడ, జూన్ 28,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం అవంతిపురం వద్ద శుక్రవారం డంపింగ్ యార్డ్ సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి 6గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై కె. నరేష్ కుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా పేకాట ఆడుతున్న నషీర్ పాషా,ఫయాజ్, రాయుడు,షబ్బీర్,లతీఫ్, చైతన్య లను అదుపులోకి తీసుకుని వారివద్ద 43,940 నగదు,రెండు ద్విచక్ర వాహనాలు, మొబైల్ స్వాధీనం చేసుకుందామని, ఎస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్ పార్కింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి ,జూన్ ,28 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రం హైదరాబాద్ రోడ్డు లో గల ఎస్వి షాపింగ్ మాల్ యందు నూతనంగా నిర్ణీత రుసుముతో కార్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది..ఎస్వి కార్ పార్కింగ్ ను కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా ఎంపిపి రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్కింగ్ కాంట్రాక్టర్ బొడ్డుపల్లి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ప్రెస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎరుకొండ రాము, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,తోటపల్లి వెంకటయ్య,తోటపల్లి శ్రీను,వరికుప్పల శ్రీను, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు తోటపల్లి కళమ్మ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధుల నివారణకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి

**జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్**



గరిడేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి): అంటు వ్యాధుల నివారణకు గ్రామ స్థాయి నుంచి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో జరిగిన స్వచ్ఛ శుక్రవారం (ఫ్రై డే -డ్రై డే)కార్యక్రమంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం లో ని ఇండ్లలో తిరిగి పరిసరాల పరిశుభ్రత, వర్షాల కారణం గా నిలిచిన నీరు తొలగించడం,పారిశుద్య కార్యక్రమాలు పర్యవేక్షించిన అనంతరం మాట్లాడుతూ కొద్దీ రోజుల్లో ప్రారంభం కానున్న వనమహోత్సవం కార్యక్రమానికి మొక్కలు నాటుటకు గాను గుంతలు తవ్వి,2 మీటర్ల ఎత్తు గల మొక్కలు సిద్ధంగ ఉంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా ప్లాంటేషన్ కి స్థలాలు ఎంపిక చేసుకొని సిద్ధం గా ఉండాలని అన్నారు. అంటువ్యాధుల నివారణకు గ్రామ స్థాయి నుండి అన్ని శాఖల వారు కలిసి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీ లో బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ , ఇతర దోమల నివారణ మందులు నిల్వ ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజూ ఉదయం 8 నుండి 9 గంటల మధ్యలో %ఋా=% పూర్తి చేసుకుని ప్రజల కు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో మౌలానా పంచాయతీ కార్యదర్శి సుధీర్, ఏఎన్ఎం హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అజ్మీరా వెంక కుటుంబాన్ని పరామర్శించిన సైదిరెడ్డి

చింతలపాలెం జూన్ 28 (ప్రజా జ్యోతి) :- ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పీక్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ భర్త అజ్మీరా వెంకటేశ్వరరావు ( వెంక) కుటుంబాన్ని హుజూర్ నగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు శానంపూడి సైదిరెడ్డి శు క్రవారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఆప్తుడు, ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడు అజ్మీరా వెంకటేశ్వర్లు అకాల మరణం చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ఆన్ని వేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం జెడ్పీటీసీ చింతారెడ్డి సైదిరెడ్డి, భూక్యా నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందించిన బిజెపి కార్యకర్తలు

### మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్

నల్గొండ జూన్ 28 ప్రజా జ్యోతి: నల్లగొండ మండలం మేళ దుప్పలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు నందిపాటి అంజయ్య పూరి గుడిసె కరెంట్ షాట్ సర్క్యూట్ తో...పూర్తిగా కాలిపోయింది..టి.వి.,దుస్తులు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో..విషయం తెలియగానే... బీజేపీ కార్యకర్తలు అంజయ్య ఇంటికి చేరుకొని వారి కుటుంభ సభ్యులను పరామర్శించి జరిగిన విషయం తెలుసుకొని వెంటనే స్పందించి బీజేపీ గ్రామ కార్యకర్తలు తక్షణ సహాయంగా 10,000.00 వేల రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్,బీజేపీ సీనియర్ నాయకులు జేరిపోతుల నాగభూషణం గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శంకర్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నందిపాటి శ్రీకాంత్,నల్ల నరసింహ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,%దీజీవీ% మండల అధ్యక్షులు బొమ్మిడి శ్రీకాంత్,బూతు అధ్యక్షులు ముత్యాల మహేష్ రెడ్డి, బూతు ప్రధాన కార్యదర్శి నందిపాటి రాకేష్,నందిపాటి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పహాడ్ మండలాన్ని అధిక నిధులతో అభివృద్ధి చేశాం

### పెన్ పహాడ్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నెమ్మది బిక్షం జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య



పెన్ పహాడ్ జూన్ 28(ప్రజా జ్యోతి): ఐదేళ్ల కాలంలో సుమారు రూ.600 కోట్లతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపామని ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పిటిసి అనిత అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సహకారంతో ఎన్నో ఏళ్ల కలలను సహకారం చేసి కాళేశ్వరం జలాలతో మండలాన్ని సస్యశ్యామలం చేశామని, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కేజీబీవీ భవనం పూర్తి చేశామని అన్నారు.తమ ఐదేళ్ల పదవికాలంలో పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించిన అధికారులు వివిధ గ్రామాల ప్రజాప్రతి నిధులు పత్రికా విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా హెచ్ఇఓ చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ వివిధ గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలకు కనీస వసతులైన నీరు, కరెంటు కూడా కల్పించలేదని, సంబంధిత అధికారులు ఇకనైనా వస్తువులు కల్పించాలని సభదృష్టికి తీసుకుని వచ్చారు. ఎంపీపీ నెమ్మది బిక్షం కల్పించుకొని తక్షణమే ఆరోగ్య ఉపకేంద్రాలలో నీటి వసతులు కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ కు తెలిపారు. ఐసిడిఎస్ నివేదిక వివరించే సమయంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం సరిగా అందడం లేదని వారు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. పోషకాహారం సరైన తక్షణమే అందించి వారి పోషక విలువలు పెంచే విధంగా కృషి చేయాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. తమ పదవి ముగుస్తుండడంతో తమకది చివరి సమావేశం అని జెడ్పిటిసి అనిత అంజయ్య కంటనీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏవో కృష్ణ సందీప్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, మండల విద్యాధికారి రవి, మండల వైద్యాధికారి స్రవంతి, మండల పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హనీఫా, వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పి శరత్ చంద్ర పవర్




కొండమల్లేపల్లి, జూన్ 28, ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను నల్గొండ జిల్లా నూతన ఎస్పీ శరత్ చంద్ర పవర్ తనిఖీ చేసి సిబ్బంది పని తీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు పోలీస్ స్టేషన్ పరిసరాలను, పరిధిలోని స్థితిగతులు,పోలీస్ స్టేషన్ రికార్డుల వివరాలు,క్రైమ్ రేటు, శాంతి భద్రతలకు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. గ్రామాలలో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలి అని పేర్కొన్నారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని ప్రాథమిక సహకార సంఘాలలో రైతు సమావేశాలు నిర్వహించాలి

### షెడ్యూల్ విడుదల రైతుభరోసా(రైతుబంధు)పై రైతుల సలహాలు సూచనలు సేకరించాలి - డిసిఓ కిరణ్ కుమార్

మిర్యాలగూడ, జూన్ 28,( ప్రజా జ్యోతి ): రైతుభరోసా(రైతుబందు) పథకంపై సలహాలు సూచనలు సేకరించేందుకు రాష్ట్ర సహకార శాఖ డైరెక్టర్ ఆదేశానుసారము జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రత్యేక రైతు సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నల్లగొండ జిల్లా సహకార శాఖ అధికారి ఆర్.కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు.ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసి ఆయా సంఘాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.నల్లగొండ జిల్లాలోని 43 సంఘాల సమావేశం నిర్ణీత తేదీలలో నిర్వహించాలని కోరారు. సమావేశాలకు తమ శాఖ నుండి ఒక అధికారి హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఉద్దేశ్యం రైతుభరోసా (రైతుబంధు)పథకంపై రైతుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఈ నెల 29 నుండి జూలై 4వరకు సమావేశాలను షెడ్యూల్ ల్లో పేర్కొన్న విధంగా నిర్వహించి సలహాలు, సూచనల కాపీని జిల్లా సహకార అధికారి కార్యాలయానికి పంపాలని కోరారు.

ఈ నెల 29న గొల్లగూడ, కనగల్, జి.యడవెల్లి సంఘాల సమావేశం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటలకు వరకు ఉంటుందన్నారు.డెప్యూటీ రిజిస్ట్రార్ జి .శ్రీనివాస్ సమక్షంలో, 29న చిట్యాల, వెలిమినీడు, గుండ్రంపల్లి సంఘాల సమావేశం,డిసిఓ కిరణ్ కుమార్ సమక్షంలో, 29న తడకమళ్ళ, ఆలగడప, మిర్యాలగూడ సంఘాల సమావేశం,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి(డిఎఓ) శ్రవణ్ కుమార్ సమక్షంలో, 30న ఎల్లారెడ్డిగూడ, నార్కట్పల్లి, తాటికల్ సంఘాల సమావేశం, డిఆర్/ఎఓల సమక్షంలో, కట్టంగూర్, కేతేపల్లి, తిప్పర్తి సంఘాల సమావేశం,డిసీఓ,సమక్షంలో దేవరకొండ, తవకల్పూర్, డిండి సంఘాల సమావేశం, డిఎఓ,సమక్షంలో జూలై 1వ తారీకున సల్కునూర్, సెట్టిపాలెం, వేములపల్లి సంఘాల సమావేశం,డిఆర్/ఎఓ సమక్షంలో, నిడ్మనూర్, కొత్తపల్లి, త్రిపురారం సంఘాల సమావేశం,డిఎఓ సమక్షంలో మర్రిగూడ, నాంపల్లి, శివన్నగూడ సంఘాల సమావేశం, డిఎఓ సమక్షంలో జూలై 2న చండూర్, మునుగోడు, సంఘాల సమావేశం, డిఆర్/ఏఓ ల సమక్షంలో తుంగపాడు, బి.అన్నారం, దామరచర్ల సంఘాల సమావేశం, డిసిఓసమక్షంలో చిత్ర్యాల, తిమ్మాపూర్ సంఘాల సమావేశం, డిఎఓ సమక్షంలో జూలై 3న పెద్దవుర, పిఎ పల్లి సంఘాల సమావేశం, డిఆర్/ఎఓ ల సమక్షంలో ఎస్.గౌరారం, గుర్రంపోడు సంఘాల సమావేశం, డిసిఓ సమక్షంలో పెద్దదేవులపల్లి,బాబుసాయిపేట, వెనిగండ్ల సంఘాల సమావేశం, డిఏఓ సమక్షంలోజులై 4న గడ్డ గౌరారం లో,డిఎఓ సమక్షంలో కె. మల్లేపల్లి లో సమావేశం నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని కోరారు.

# విద్యుత్ ఉద్యోగులకు భద్రతా పరికరాలను అందించాలి

**పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలి**
**విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలి**
**తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జెండా దిమ్మె ఆవిష్కరణ**
**జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి**
**ప్రాంతీయ కార్యదర్శి యస్ అమర్నాథ్**





భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి): పోచంపల్లి సెక్షన్ విద్యుత్ కార్యాలయం వద్ద తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జెండా దిమ్మెను జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి యస్ అమర్నాథ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని మాట్లాడుతూ 24 గంటలు ఎండానక వాన అనక ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం 1104 యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు. యూనియన్ దిమ్మె ఏర్పాటు చేయడానికి కృషిచేసిన పోచంపల్లి సెక్షన్ లీడర్ మిస్బావుద్దీన్, బొల్లెపల్లి మహేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. కార్మిక సమస్యలపై మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే విద్యుత్ ఉద్యోగులకు అవసరమాగు భద్రతా పరికరాలను యాజమాన్యం వెంటనే ఇవ్వాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం జిల్లా అదనపు కార్యదర్శి ఏ తిరుమలయ్య జిల్లా కోశాధికారి ఏ శ్రీనివాసరెడ్డి చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి డివిజన్ అదనపు కార్యదర్శులు అశోక్ నోముల యాదయ్య డివిజన్ ట్రెజరర్ సురేష్ భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, కార్యదర్శి టి రమేష్ రెడ్డి గుణగంటి బాబుగౌడ్ శ్రీరామ్ రెడ్డి సోమిరెడ్డి జనార్దన్ మహేష్ నరసిములు స్వామి మహేష్ యాకుబ్ పాషా, ఎలేంద్ర కుమార్ బొల్లెపల్లి మహేష్ అశోకు జంగయ్య సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ సూపర్ మార్కెట్ తనిఖీ

**ఫుడ్ లైసెన్సు తప్పనిసరి**
**ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్**
**ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి**

భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని రిలేయన్స్ స్మార్ట్ సూపర్ మార్కెట్ ని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా సూపర్ మార్కెట్స్ ను మొత్తం తిరిగి ప్రతి వస్తువును పరిశీలించి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. అమ్మే ప్రతి పథార్థములపై మంఫాక్చరింగ్ గూడ్స్ తేదీ మరియు ఎక్సపైరి తప్పకుండ ఉండాలని, ఎఫ్.ఎస్.ఎస్.ఏ. ఐ అనుమతి పొంది ఉన్న పదార్థాలను మాత్రమే అమ్మాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండాఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హేచ్చరించారు. అదే విధంగా తిన్నదగు ఆహార పదార్థాల వ్యాపారస్తులు ఎవరైనా పాల వ్యాపారులు, కిరాణా కొట్టు వ్యాపారులు, బేకిరీలు,స్వీట్ హౌస్‌లు,బియ్యపు వ్యాపారులు, మాంసం అమ్మే వ్యాపారులు, చేపలు అమ్మే వ్యాపారస్తులు, కూరగాయలు అమ్మే వ్యాపారస్తులు, మొదలగువారు తప్పకుండా ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని తెలియజేశారు.



# బ్యాంక్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం

**బ్యాంక్ చైర్మన్ తడక రమేష్**
**బ్యాంక్ పాలకవర్గంను ఘనంగా సన్మానించిన చేనేత కార్మిక చీరల ఉత్పత్తి దారుల సంఘం**

భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి): దీ పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి మేమంతా ఎల్లవేళలా కృషి చేస్తామని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు. పోచంపల్లి చేనేత కార్మిక చీరల ఉత్పత్తి దారుల సంఘం ఆద్వర్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో విజయం సాధించి ప్రమాణస్వీకారం చేసిన ఛైర్మెన్ తడ్క రమేష్ వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్ డైరెక్టర్లు ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, గుండు కావ్య మధు, కర్నాటి భార్గవిలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడ్క వెంకటేష్ పాల్గొని భవిష్యత్తులో బ్యాంక్ సేవలను సమాన్యులందరికి చెరవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అంకం మురళి అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పాలాది యాదగిరి ప్రధాన కార్యదర్శి ఏలే పాండు సహాయ కార్యదర్శి ఆడేపు ఆంజనేయులు కోశాధికారి కుడికాల బలరాం గౌరవ సలహాదారులు బోగ రమేష్ కౌన్సిలర్ కుడికాల అఖిల మాజీ అధ్యక్షులు రుద్ర శ్రీశైలం మాజీ ఉపాధ్యక్షులు వనం బుచ్చిదాసు మాజీ ప్రధాన కార్యదర్శి కడవేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**
**ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం**

నాంపల్లి, జూన్, 28 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం పైన చర్చ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, జడ్పిటిసి, మరియు ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో ఐదు సంవత్సరాలు ప్రజా పరిపాలన కొనసాగించిన మండల పరిధిలోని ఎంపీటీసీలకు, ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి, మెమెంటోస్ బహుకరించారు. అదేవిధంగా జడ్పిటిసి ఏవి రెడ్డి ఎంపీపీ దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎంపీపీ దంపతులను శాలువాతో సత్కరించి మెమెంటో బహూకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో పలు కార్యాలయాలు అధికారులు సరైన సమయంలో స్పందించి ప్రజలకు చేదోడుగా ఉన్నారని, ఇకపైన కూడా ప్రజా సమస్యల పైన స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం నాంపల్లి జెడ్పిటిసి ఏవీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించే కార్యక్రమం ద్వారా పలు శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సమన్వయం కోల్పోతున్నారని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పైన వెంటనే స్పందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఝాన్సీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఆయకట్టు నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి–జూన్ –28( ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలో ఉన్న డిండి ప్రాజెక్టు నుండి శుక్రవారం రోజున దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రావుతో కలిసి ఆయకట్టు ప్రాంతానికి నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆశయమని, అందుకే వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ పై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందని, ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేసి విపక్షాల నోరు మూస్తామని, రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ అశయమని ఆయన అన్నారు. మరియు రైతు భరోసా పై ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందించేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘం నియమించడం జరిగిందని, హోర్హులైన రైతులకే రైతు భరోసా అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

